# గ్రహ యంత్రముల విజ్ఞానము

మంత్రము: ఒకే భావన కల ఆలోచన మనము నిరంతరము జ్ఞప్తికి చేసుకొనుటవలన మంత్రములో వాడే పాదార్ధములు భౌతికత్వాన్ని సాధిస్తాయి, పదము పదార్ధముగా మారుతుంది. మంత్రము అనగా కణాల కూర్పు. మనము ప్రతి రోజూ ఆహారాన్ని స్వీకరించేప్పుడు చెప్పే మంత్రాల వలన ఆ మంత్రముల యొక్క శక్తి పదార్ధముగా మారి ప్రాణ శక్తి బాగా అభివృద్ధి చెంది రోగ రహిత జీవితాన్ని అమృతత్వ ప్రాప్తిని పొందవచ్చు. మంత్ర విజ్ఞానము మనకు మనము ఉచ్చరించే మంత్రములను ఎలా ఘనీభూతము చేసి కావలసిన ఫలితాన్ని పొందాలో చెప్తుంది.

జీవితమును ఒక దేవతగా ఆరాధించటము అనగా మన నిత్య జీవితములో మనము చేసే ప్రతి పని సాధనాత్మకముగా మార్చుకుని జీవించటమే.

యంత్రము: ప్రతి రోజూ ఆహారాన్ని స్వీకరించేటప్పుడు యంత్రము ఎందుకు వేసుకోవాలి? ఎలా వేసుకోవాలి?

మనుషులు అందరికీ ఒకే విధముగా ఒకే సంఖ్యలో ఉండేవి వారాలు. ఆదివారము నుండి శనివారము వరకు ఏడు రోజులు. ఇవి పృధ్విపైన అందరికీ ఒకటే, భాష మారచ్చు కానీ ఒక రోజు ఒక వారముకు సంబంధించినదై ఉంటుంది. ఈ వారములు అనేవి గ్రహాలమీద ఆధారపడి నిర్ణయింపబడ్డాయి. ప్రతి గ్రహానికి ఒక యంత్రము ఉంటుంది. మనిషికి హృదయము ఎలా పని చేస్తుందో గ్రహాలకు యంత్రము అలానే హృదయము  వలె పనిచేస్తుంది. ఏడు వారాలకి సంబంధించిన ఏడు గ్రహాలకు ఒక చక్రీయ క్రమము ఉంటుంది. చంద్రుడి చక్రీయ గమనము 6 సంవత్సరములకు ఒకటి , ఇది అతి తక్కువ. శుక్రుడి చక్రీయ గమనము 20 సంవత్సరములు, ఇది అందరికంటె ఎక్కువ.

మనుషులకు అందరికీ దిక్కులు కూడా ఒకే రకంగా ఉంటాయి, సూర్యు డు ఉదియిం చే దిక్కు తూర్పు, అస్తమిం చే  దిక్కు పడమర..... అలాగే మనకు 10 దిశలు ఉన్నాయి.
అవి :

హృదయము నుండి పైకి వెళ్ళే దిశ - తూర్పు

హృదయము నుండి క్రిందికి వెళ్ళే దిశ - పడమర

హృదయము నుండి కుడివైపుకి వెళ్ళే దిశ - దక్షిణము

హృదయము నుండి ఎడమ వైపుకి వెళ్ళే దిశ - ఉత్తరము

ఇవి నాలుగు దిశలు వీటికి నాలుగు కోణాలు కూడా ఉన్నాయి, అవి ఈశాన్యము, ఆగ్నేయము, నైఋతి & వాయువ్యము, ఇవి కాక భూమి ఆకాశములు - ఊర్ధ్వ అధోముఖములు. ఇవి మొత్తము దశ దిశలు.

Table:

గ్రహములు - వారములు - చక్రములు

సూర్యుడు - ఆదివారము - అనాహతము

చంద్రుడు - సోమ వారము - స్వాధిష్ఠానము

కుజుడు - మంగళ వారము - సహస్రారము ము

బుధుడు - బుధ వారము - మణిపూరకము

గురువు - గురు వారము - ఆజ్ఞా చక్రము

శుక్రుడు - శుక్రవారము - విశుద్ధి చక్రము

శని - శని వారము - మూలా ధారము

మన శరీరములో ఉండే కణ సముదాయాల అరేంజ్ మెంట్ ఏడు గ్రహాల మీద మాత్రమే ఆధారపడి ఉన్నది. ఈ యంత్రాలను మనము ఆహారమును తినేప్పుడు వేస్కోవటము, గుర్తు చేసుకోవటము ద్వారా ఏడు చక్రాలకు, ఏడు గ్రహాలకు మధ్య చక్కటి సమన్వయము ఏర్పడుతుంది.

పృధ్విని, దాని పైన ఉన్న సమస్త ప్రాణకోటిని ఏడు గ్రహములు దశ దిశలనుండి ప్రభావితము చేస్తూ ఉంటాయి. సూర్య కిరణములు యొక్క ఏడు కిరణములు మనషుల ఏడు చక్రములపై ప్రభావాన్ని చూపినట్లే, ఈ గ్రహములు కూడా ఆ వారమును బట్టి మనలను ప్రభావితము చేస్తూ ఉంటాయి.

ప్రతీ గ్రహమునకు ఒక చక్రము ఉన్నది గ్రహములు అనగా గ్రహించేవి - మనలోని గ్రహములు బయటనుండి వచ్చే శక్తిని గ్రహించటానికి మనకు యంత్రము ఉపయోగపడుతుంది. సూర్యుడు ప్రతీ రోజూ ఉదయిస్తాడూ, అస్తమిస్తాడు, ఒక చక్రీయ గమనములో నడుస్తాడు అలాగే అన్ని గ్రహములు. సూర్యుని యొక్క శక్తిని గ్రహించటానికి ఒక పద్ధతి ఉంది, అది ఆ యంత్రములో వేసే సంఖ్యలవలె చరిస్తుంది. ఆ సంఖ్యకు, గ్రహ గమనమునకు, దిక్కుకి గల సంబంధము మనకు ఈ యంత్రములు ప్రతిరోజూ వెయ్యటమువలన వస్తుంది. ప్రతి రోజూ ఆహారమును తీస్కొనే ముందు తడి నీటితో ఉంగరము వేలితో మన కంచములో వేసుకునే యంత్రము ద్వారా ఆ రోజు ఉన్న గ్రహము యొక్క అనుగ్రహాన్ని మనము గ్రహించవచ్చు.

నీటికి స్పందనలను అదుపుచెయ్యగల శక్తి ఉంటుంది. అందువలన మనము నీటితో తడిసిన వేలితో ఈ యంత్రాన్ని గీస్తాము. ఉంగరము వేలిని “అనామిక “ వేలు అంటాము, అనగా పేరు లేనిది అదే పరమే వ్యోమన్. అంతటా వ్యాపించి ఉన్న ఆ భగవంతుని తత్వాన్ని, ఆ దైవీ గుణ గుణాలను మనలోకి గ్రహించే విద్యను ఈ యంత్రముల ద్వారా మనకు ఋషులు అందించారు.

యంత్రము వేసే విధానము: యంత్రము అనగా geometric design.

ఈ క్రింది చిత్రములో చూపిన విధముగా ముందుగా ఒక చతుష్కోణము (square) ఆకృతిని గీసి దానిని అడ్డముగా, నిలువుగా మూడు భాగములుగా గీసుకోవాలి. ఉత్తరం దిశలో ఉన్న చిన్న సంఖ్యలో మొదలుపెట్టి ఆరోహణ క్రమములో సంఖ్యల్ని వేస్తూ దక్షిణ దిశలో ఉన్న పెద్ద సంఖ్యలో ముగించాలి. (ఉత్తరము, అగ్నేయము, పశ్చిమము, నైరుతి, కేంద్రము, ఈశాన్యము, తూర్పు, వాయువ్యము, దక్షిణము).

Insert Yantras here:

ఈ ఏడు యంత్రాలను కలిపితే వచ్చే అద్భుతమైన యంత్రము మానవ శరీరము  అదే శ్రీ యంత్రము. శ్రీ విద్య జ్ఞానాన్ని పొందటము ప్రతి మనిషి లక్ష్యము, ఎందుకంటె మనిషి శ్రీ యంత్ర స్వరూపుడూ కనుక !






















మనము వ్యాధులతో  ఆసుపత్రులకు, రకరకాల వైద్య విధానలు తెలుసుకుని ఉపచారాలను పొందటానికి కాక ఈ విజ్ఞాన్ని తెలుసుకుని మనము ఆచరిస్తూ మన పిల్లలకు అందిచవలసిన ఆవశ్యకత నేటి నిర్వీర్యమవుతున్న మానవ సమాజములో ఎంతైనా ఉన్నది.
మొదట కొన్ని రోజులు ఈ యంత్ర మంత్రములు నేర్చుకునేందుకు సమయము పట్టినప్పటికీ పట్టుదలతో ఈ విజ్ఞానాన్ని  అర్థం చేసుకుని ఆచరించగలిగితే మానవుడు దేవ మానవుడుగా అమృతత్వాన్ని పొందుట తథ్యమని ఋషి వాక్కు - ఇదే సత్యము, సత్యము & సత్యము.
Prevention is better than cure.